www.prajasakti.com
ప్రజాశక్తి
మంగళవారం 19 డిసెంబర్ 2023
5
తిరుపతి



వికసిత్ భారత్ సంకల్ప యాత్రలో రాష్ట్ర గవర్నర్ అబ్దుల్ నజీర్

చిత్తూరులో..

తిరుపతిలో..

సమ్మె 'ఒడి'లో 'అమ్మ'లు..!

అంగన్‌వాడీలు సమ్మె ప్రారంభించి ఏడో రోజూ కొనసాగుతోంది.. రోజురోజుకీ పలు పార్టీల, ప్రజాసంఘాల మద్దతు వీరికి లభిస్తోంది. ఏడోరోజు సోమవారం సబ్‌కలెక్టరేట్లు, ఆర్డీవో కార్యాలయాలు వేలాదిమంది అంగన్‌వాడీలతో దద్దరిల్లాయి. వేతనం పెంచేంత వరకూ సమ్మె ఆపేది లేదని, 'అమ్మఒడి' లేకనే సమ్మె'ఒడి' చేపట్టామన్నారు. ఓ వైపు వేతనాల పేరిట సంక్షేమ పథకాలు అమలు కావడం లేదని, మరోవైపు నిత్యావసర ధరలు పెరిగి ఇచ్చే వేతనాలు ఓ మూలకు చాలడం లేదని మండిపడ్డారు.

- పెరుగుతున్న ప్రజాసంఘాల మద్దతు
- ఏడోరోజు దద్దరిల్లిన ఆర్డీవో కేంద్రాలు
- వేలాదిగా తరలివచ్చిన అంగన్‌వాడీలు

ప్రజాశక్తి - తిరుపతి టౌన్, చిత్తూరు అర్బన్, యంత్రాంగం

తిరుపతి ఆర్డీవో కార్యాలయం వద్ద పెద్దఎత్తున మహాధర్నా జరిగింది. సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు వందవాసి నాగరాజు, యూనియన్ జిల్లా కార్యదర్శి వాణిశ్రీ, డివైఎఫ్ఐ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎస్.జయచంద్ర, ఐద్వా జిల్లా కార్యదర్శి డాక్టర్ పి.సాయిలక్ష్మి, జిల్లా నాయకులు టి.సుబ్రమణ్యం, లక్ష్మి, బుజ్జి, వెంకటేష్, మురళి, ప్రత్యేక రాయలసీమ సాధన సమితి రాష్ట్ర అధ్యక్షులు కూరపాటి సురేష్ తదితరులు సంఘీభావం ప్రకటించారు. ఆర్డీవోకు వినతిపత్రం సమర్పించారు. అనంతరం రోడ్లపై భిక్షాటన చేస్తూ తాము ఎందుకు సమ్మె చేస్తున్నామో అందరికీ వివరించే ప్రయత్నం చేశారు. ఈ కార్యక్రమంలో విజయకుమారి, నాగభూషణమ్మ, లీల, నాగరాజమ్మ, ప్రియదర్శిని పాల్గొన్నారు.

✦ గూడూరు ఆర్డీవో కార్యాలయం గూడూరు, వెంకటగిరి, కోట ప్రాజెక్టుల నుంచి వెయ్యిమందికి పైగా అంగన్‌వాడీ కార్యకర్తలు నినాదాలతో దద్దరిల్లింది. ఆర్డీవో కిరణ్‌కుమార్‌కు సమస్యలతో కూడిన వినతిపత్రాన్ని అందజేశారు. సిఐటియు జిల్లా అధ్యక్షులు జి.బాలసుబ్రమణ్యం నేతృత్వం వహించారు. కేంద్ర మాజీ మంత్రి డాక్టర్ చింతామోహన్ సంఘీభావం ప్రకటిస్తూ ప్రాథమిక పాఠశాలలో టీచర్లకు ఎంత వేతనం ఇస్తున్నారో అంత వేతనం అంగన్‌వాడీలకు ఇవ్వాలన్నారు. కాంగ్రెస్ నాయకులు పంటా శ్రీనివాసులురెడ్డి, సిఐటియు నాయకులు జోగి శివకుమార్, బివి రమణయ్య, అంగన్‌వాడీ జిల్లా అధ్యక్షురాలు పద్మలీల, రూరల్ ఇంద్రావతి, స్వరూపరాణి, మంజుల, సుభాషిణి, విజయమ్మ, కుమారి, ఆసియా, మంగమ్మ, సుబ్బమ్మ పాల్గొన్నారు.

✦ శ్రీకాళహస్తి ఆర్డీవో కార్యాలయం వద్ద వెయ్యిమంది పైగా అంగన్‌వాడీలు మెరుపు సమ్మెకు దిగారు. వన్‌టౌన్‌పోలీసులు భారీగా మోహరించారు. సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు అంగేరి పుల్లయ్య, ఐఎఫ్‌టియు జిల్లా ఉపాధ్యక్షులు రామిశెట్టి వెంకయ్య సంఘీభావం తెలిపారు. అమ్మ పాత్ర పోషిస్తున్న అంగన్‌వాడీల పట్ల జగన్‌ప్రభుత్వం వ్యవహరిస్తున్న తీరు శోచనీయమన్నారు.

✦ సూళ్లూరుపేటలో ఆర్డీవో కార్యాలయం ఆవరణలో మహాధర్నా జరిగింది. 600మంది అంగన్‌వాడీలు పాల్గొన్నారు. సిపిఎం నాయకులు జనార్దన్, అంగన్‌వాడీ క్లస్టర్ నాయకురాలు మేకల హైమావతి, సిఐటియు నాయకులు రమణయ్య, కె.లక్ష్మయ్య, టిడిపి నాయకురాలు బుద్ధి విజయలక్ష్మి సంఘీభావం ప్రకటించారు.

✦ బివిఎన్ కండ్రిగ ఎంపిడిఒ కార్యాలయం వద్ద అంగన్‌వాడీ టీచర్లు, ఆయాలు కళ్లకు గంతలు కట్టుకుని నిరవధిక సమ్మెలో పాల్గొన్నారు. నాయకులు శోభ, కె.సుదర్శన నాయకత్వం వహించారు.

✦ రేణిగుంటలో మంచినీళ్లగుంట పాత తహశీల్దార్ కార్యాలయం వద్ద నిరసన కొనసాగింది. ఉదయం 10 నుంచి సాయంత్రం 4 గంటల వరకు 150 మంది శిబిరంలో పాల్గొని నిరసన తెలిపారని ప్రాజెక్టు అధ్యక్షురాలు ధనమ్మ తెలిపారు. టిడిపి పట్టణాధ్యక్షులు మహబూబ్‌బాష నాయకత్వంలో అంగన్‌వాడీ కార్యకర్తలకు అన్నదానం చేశారు. సిఐటియు నాయకులు హరినాథ్, వెంకటరమణ, సెల్వరాజ్ పాల్గొని మద్దతు తెలిపారు.

✦ పాకాలలో యుటిఎఫ్ జిల్లా కోశాధికారి పత్తిపాటి రమేష్‌నాయుడు ఓ ప్రకటనలో సంఘీభావం తెలిపారు.

✦ వెంకటగిరిలో ఐఎఫ్‌టియు రాష్ట్ర గౌరవాధ్యక్షులు హరికృష్ణ సంఘీభావం ప్రకటించారు.

✦ నగరిలో యూనియన్ నాయకులు ధనకోటి, మునెమ్మ, ఉమ ఆధ్వర్యంలో సమ్మె కొనసాగింది. ఏఐటియుసి, సిఐటియు, ఎఫ్ఐటియు నాయకులు కోదండయ్య, సురేంద్ర, సురేందర్‌నాథ్ సంఘీభావం తెలిపారు. నగరి ఆర్డీవోకు వినతిత్రం సమర్పించారు.

పోరాటాల ద్వారానే హక్కులుసాధించుకుద్దాం : నరసింహారావు

చిత్తూరుఅర్బన్: సమ్మెలో ఉన్న అంగన్వాడీలను బెదిరింపులకు పాల్పడుతూ ప్రభుత్వం అత్యంత దుర్మార్గంగా వ్యవహరించడాన్ని నిరశిస్తూ సోమవారం చిత్తూరు, గుడిపాల, యాదమరి, చిత్తూరు రూరల్ ప్రాజెక్టుల అంగన్వాడీలు చిత్తూరు ఆర్‌డిఒ కార్యాలయం ఎదట ధర్నా చేశారు. విన్నూత రీతిలో గ్రామ దేవత అమ్మోరు పూనినట్లుగా వేపాకులతో అంగన్వాడీలు నిరసన వ్యక్తం చేశారు. పోరాటాలను అణచివేయడం సాధ్యంకాదని గత అనుభాలు తెలియజేస్తున్నాయని సిఐటియు రాష్ట్ర కార్యదర్శి నరసింహారావు అన్నారు. అంగన్వాడీల ధర్నాకు సంపూర్ణ మద్దతు ప్రకటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అంగన్వాడీల పోరాట పటిమ ఏపాటిదో తెలిసిందేనన్నారు. సమస్యలు పరిష్కరించేంత వరకు సమ్మె కొనసాగుతుందని స్పష్టం చేశారు. అంగన్వాడీల పోరాటానికి రైతు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షురాలు హేమలత మద్దతు ప్రకటించారు. ప్రభుత్వం మొండిగా వ్యవహరించకుండా అంగన్వాడీల సమస్యలపై సానుకూలంగా స్పందించి పరిష్కరించాలన్నారు. ఈ ధర్నా కార్యక్రమంలో సిఐటియు జిల్లా అధ్యక్షులు చైతన్య, అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి షకిలా, అంగన్వాడీ అసోషియేషన్ నాయకులు ప్రభావతి, అంగన్వాడీ యూనియన్ నాయకులు సృజని, మమత, బుజ్జి, శశికళ, ఆటో యూనియన్ నాయకులు ప్రసాద్‌లతో పాటు వందలాంది మంది అంగన్వాడీ కార్యకర్తలు, సహాయకులు పాల్గొన్నారు.

గూడూరు ఆర్డీవోకు వినతిపత్రం ఇస్తూ...


నగరిలో నిరసన

కేంద్ర ప్రభుత్వ పథకాల అవగాహనే లక్ష్యం

వికసిత్ భారత్ సంకల్ప యాత్రలో గవర్నర్

ప్రజాశక్తి - క్యాంపస్ (తిరుపతి జిల్లా)

2047 నాటికి భారత్ మహాశక్తివంతమైన దేశంగా నిలవనున్నదని, కేంద్ర ప్రభుత్వ పథకాలను ప్రజలు వినియోగించుకోవాలని రాష్ట్ర గవర్నర్ ఎస్.అబ్దుల్ నజీర్ అన్నారు. కేంద్ర ప్రభుత్వ పథకాలపై అధికార యంత్రాంగం అవగాహన కల్పించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. సోమవారం శ్రీ పద్మావతి మహిళా విశ్వ విద్యాలయం ప్రియదర్శిని ఆడిటోరియంలో ఏర్పాటు చేసిన వికసిత్ భారత్ సంకల్ప యాత్ర కార్యక్రమంలో గవర్నర్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. విశ్వ విద్యాలయం వైస్‌ఛాన్సలర్ ప్రొఫెసర్ భారతి, కలెక్టర్ కె.వెంకటరమణారెడ్డి, ఎంఎల్‌సి సిపాయి సుబ్రమణ్యం, మేయర్ డాక్టర్ శిరీష, కమిషనర్ హరిత, గ్రామ పంచాయతీ అధికారి రాజశేఖర్‌రెడ్డి హాజరయ్యారు. గవర్నర్ మాట్లాడుతూ సంక్షేమ పథకాల ప్రయోజనాలను అర్హులందరికీ అందేలా అవగాహన కల్పించడంతో పాటు, కోట్లాది మంది పౌరుల నిర్లక్ష్య భావనను దూరం చేయడం ఈ యాత్ర లక్ష్యమన్నారు. వికసిత్ భారత్ సంకల్ప్ యాత్ర అన్ని సంక్షేమ పథకాల ప్రయోజనాలను చివరి మైలు ప్రజల వరకు చేరేలా లక్ష్యంగా సాగుతోందన్నారు.

ఇంటర్ పరీక్షా కేంద్రాన్ని పర్యవేక్షించిన ఆర్ఐఓ

ప్రజాశక్తి - పిచ్చాటూరు

పిచ్చాటూరు జడ్పీ హైస్కూల్ నందు ఇంటర్మీడియట్ పరీక్షా కేంద్రాన్ని సోమవారం ఉదయం ఇంటర్ విద్య ప్రాంతీయ పర్యవేక్షణ అధికారి ప్రభాకర్ రెడ్డి తనిఖీ చేశారు. ఆయన మాట్లాడుతూ పిచ్చాటూరు జడ్పీ హైస్కూల్ నందు ఇంటర్మీడియట్ విద్యార్థులకు జరగబోవు పరీక్షా కేంద్రాన్ని పరిశీలించామని, వారికి కావలసిన సదుపాయాలు, గదులు డెస్కు అన్ని ఉన్నాయని, చుట్టుపక్కల ఉన్న ఎనిమిది కళాశాలల విద్యార్థులు పరీక్ష రాయుటకు అన్ని వసతులు ఉన్నాయని తెలిపారు. ఇంకా రెండో కేంద్రాన్ని కూడా ఇక్కడే ఏర్పాటు చేయడానికి సన్నహాలు చేస్తున్నామని తెలిపారు, విద్యార్థులకు ఎలాంటి ఆటంకాలు లేకుండా అన్ని వసతులు సదుపాయాలు ఉన్నాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ యుగంధర్ రాజు, కళాశాల ప్రిన్సిపాల్ శ్రీధర్, జడ్పీ హైస్కూల్ హెడ్మాస్టర్ గిరిబాబు పాల్గొన్నారు.

శ్రీ సిటీ డిఎస్పిపై చర్యలు తీసుకోవాలి : సిపిఎం

ప్రజాశక్తి - సత్యవేడు

సత్యవేడు పారిశ్రామిక మండలి వద్ద ఏర్పాటుచేసిన శ్రీ సిటీ పోలీస్ డిఎస్పి జగదీష్ నాయక్ పై చర్యలు తీసుకొని బదిలీ చేయాలని సిపిఎం తిరుపతి జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు దాసరి జనార్ధన్ డిమాండ్ చేశారు. సోమవారం బాధితులతో కలిసి శ్రీ సిటీ పోలీస్ స్టేషన్ ఎదుట ధర్నాకు దిగారు. ఈ సందర్భంగా దాసరి జనార్దన్, సత్యవేడు మండల కార్యదర్శి రమేష్ మాట్లాడుతూ ఏళ్ల తరబడి శ్రీ సిటీ పోలీస్ స్టేషన్లో సీఐగా పనిచేసి, డిఎస్పీగా ప్రమోషన్ వస్తే మళ్లీ శ్రీ సిటీ లోనే పోస్ట్ వేయించుకొని తమ పీఠాన్ని పదిలం చేసుకొని ఇ క్కడ వస్తున్న కేసులను నీరుగారుస్తూ ప్రజలకు న్యాయం చేయకుండా వేధిస్తున్నాడని విమర్శించారు. సత్యవేడు మండలం రాచపాలెం దళితుడు కుమార్‌ను కొందరు పెత్తందారులు హత్య చేయగా దానిని అనుమానాస్పద కేసుగా నమోదు చేసి విచారణ చేయకుండా బాధితుడు భార్య గౌరీ కి డబ్బులు ఇస్తామని మధ్యస్తాలు చేస్తూ కాలయాపన చేస్తున్నారని విమర్శించారు . ఇటీవల ఒక మాజీ సర్పంచ్ పై ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు అయితే ఇంతవరకు అరెస్టు చేయలేదని విమర్శించారు. శ్రీ సిటీ పారిశ్రామికవాడలో జరుగుతున్న అనేక దొంగతనాల కేసులోనూ విచారణ చేపట్టకుండా కాలయాపన చేయడంపై విమర్శించారు .తక్షనమే డిఎస్పిని బదిలీ చేయకుంటే పోలీసు స్టేషన్‌ను ముట్టడిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మునస్వామి, మురళి, శేఖర్, బాధితురాలు గౌరి, వరాలయ్య, కోనయ్య, హరినాథ్, చిన్ని పాల్గొన్నారు.

బాలోత్సవంలో మంగళం విద్యార్థుల ప్రతిభ

ప్రజాశక్తి-తిరుపతి(మంగళం)

తిరుపతి నెహ్రూ మున్సిపల్ హైస్కూల్ వేదికగా ఈనెల 16, 17తేదీల్లో జరిగిన తిరుపతి బాలోత్సావం పిల్లల పండుగలో మంగళం ట్రెండ్స్ విద్యార్థులు ఉత్తమ ప్రతిభ కనబరిచి బహుమతులు అందుకున్నారని పాఠశాల ప్రధానోపాధ్యాయులు సి. కేశవుల నాయుడు తెలిపారు. విద్యార్థులు 15 విభాగాల పోటీలలో పాల్గొన్నారు. మట్టితో బొమ్మలు చేయడం సీనియర్ విభాగంలో చైతన్య కుమార్ 9వ తరగతి తల్లిబిడ్డ అనే మట్టి బొమ్మను తయారుచేసి తతీయ స్థానంలో నిలిచాడన్నారు. కరాటే జూనియర్స్ విభాగంలో జి.యోగి 8వ తరగతి విద్యార్థి ద్వితీయ స్థానంలో నిలిచి వెండి పతకాన్ని సొంతం చేసుకున్నాడన్నారు. స్పెల్ బి, వకత్వం పోటీ ఇంగ్లీష్ సీనియర్ విభాగాల్లో జ్యోతిష్ 9వ తరగతి విద్యార్థి, చిత్రలేఖనం జూనియర్స్ యశ్వంత్ 6వ తరగతి, హరిప్రియ 9వ తరగతి చిత్రలేఖనం, కోలాటం సీనియర్స్ విభాగంలో హరిప్రియ బందం పాల్గొన్నారన్నారు. ప్రతిభ కనబరిచిన విద్యార్థులను బాలోత్సవం కార్యనిర్వాహకులు డాక్టర్ నేమిలేటి కిట్టన్న ప్రత్యేకంగా అభినందించారు.

టెన్త్ స్టడీ మెటీరియల్ పంపిణీ

నారాయణవనం : జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదో తరగతి చదువుతున్న విద్యార్థులకు యుటిఎఫ్ ఆధ్వర్యంలో టెన్త్ స్టడీ మెటీరియల్‌ను ఇన్‌ఛార్జి ప్రధానోపాధ్యాయులు లక్ష్మీప్రసాద్ ఆధ్వర్యంలో అందించారు. ఆంగ్ల మాధ్యమంలో తయారు చేసిన ఈ మెటీరియల్ రాష్ట్రంలోని విషయ నిష్ణాతులైన వారిచే రూపొందించినట్లు తెలిపారు. మెటీరియల్ ధర రూ.75 మాత్రమేనని, విద్యార్థులకు పది రూపాయలు తగ్గించి ఇస్తున్నట్లు రాష్ట్ర నాయకులు దాసరి మునెయ్య తెలిపారు.

23న శ్రీకల్యాణ వేంకటేశ్వరస్వామి వైకుంఠ ఏకాదశి

తిరుపతి సిటీ : శ్రీనివాసమంగాపురం శ్రీ కల్యాణ వేంకటేశ్వరస్వామి ఆలయంలో డిసెంబరు 23న వైకుంఠ ఏకాదశి, 24న వైకుంఠ ద్వాదశి పర్వదినాల సందర్భంగా ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించనున్నారు. డిసెంబరు 23, 24వ తేదీల్లో ఆర్జిత కల్యాణోత్సవం సేవను టీటీడీ రద్దు చేసింది.

శిల్ప కళా కోర్సులకు దరఖాస్తులు ఆహ్వానం

తిరుపతి సిటీ : శ్రీ వేంకటేశ్వర సంప్రదాయ ఆలయ శిల్ప కళాశాలలో 2023-24 విద్యాసంవత్సరానికి గాను సాయంత్రం కోర్సులలో ప్రవేశానికి అర్హులైన విద్యార్థులు దరఖాస్తు చేసుకోవాలని ప్రిన్సిపాల్ విజ్ఞప్తి చేశారు. ఏడాది కాలం శిక్షణ కలిగిన సర్టిఫికేట్ కోర్సులైన "సంప్రదాయ కళంకారి కళ", "శిల్పకళల యందు ప్రాథమిక అంశాలు అనే కోర్సులు నూతనంగా ప్రవేశపెట్టారు. ఆసక్తి కలిగిన మహిళలు, పురుషులకు కళాశాలలో దరఖాస్తులు అందుబాటులో ఉంటాయి. పూర్తి చేసిన దరఖాస్తులను డిసెంబరు 31వ తేదీ సాయంత్రంలోపు కళాశాలలో సమర్పించాల్సి ఉంటుంది. కోర్సులో ప్రవేశం పొందేందుకు 10 వ తరగతి పాసై ఉండాలి. వీరికి గరిష్ట వయో పరిమితి లేదు.

నిరుద్యోగుల వయోపరిమితి పెంచాలి

తిరుపతి(మంగళం): నిరుద్యోగ యువత వయోపరిమితిని 44 సంవత్సరాలకు పెంచాలని ఎన్ఎస్‌యుఐ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జేన్నే మల్లికార్జున ఆధ్వర్యంలో జిల్లా కలెక్టరేట్లో నిర్వహించిన స్పందన కార్యక్రమంలో అధికారులకు వినతి పత్రం ఇచ్చారు. గ్రూప్ 1, 2 పోస్టుల సంఖ్యను పెంచి నోటిఫికేషన్ ఇవ్వాలని, అలానే మెగా డీఎస్సీ ద్వారా 50వేల ఉపాధ్యాయ పోస్టులకు రాష్ట్ర ప్రభుత్వం నోటిఫికేషన్ విడుదల చేయాలని కోరారు. జిల్లా అధ్యక్షులు షేక్ జావేద్, అజయ్, వికాస్ పాల్గొన్నారు.

శివశంకర్ రాజు ఆర్థిక సాయం

తిరుపతి(మంగళం): మంగళం పరిధిలోని తిరుమల నగర్ గ్రామపంచాయతీ తుడా క్వార్టర్స్ ఎల్ఐజి 4-135లో నివాసముండే ఎం. శ్రీనివాసరావుకు షుగర్ వ్యాధితో తీవ్ర అనారోగ్యానికి గురై ఇటీవల కుడి కాలు పాదం భాగాన్ని వైద్యులు తొలగించారు. దీంతో శ్రీనివాసరావు కుటుంబం గడవడమే కష్టంగా మారింది. విషయం తెలుసుకున్న పంచాయతీ వైసిపి బాధ్యులు గుండ్రాజు శివశంకర్ రాజు సోమవారం వారి నివాసానికి వెళ్లి ఆర్థిక సాయంగా 10 వేల రూపాయలను అందించి తన దాతత్వాన్ని చాటుకున్నారు. శ్రీనివాసరావుకు సంతానం లేరు. భార్య ఎస్.విజయదుర్గతో కలిసి తుడా క్వార్టర్స్ లో నివాసం ఉంటున్నారు. ఈ కార్యక్రమంలో రుద్రపాల్ , వార్డు సభ్యులు మణి, చెంగలరాయులు పాల్గొన్నారు.

మున్సిపల్ కార్మికులను పర్మినెంట్ చేయాలి : సిఐటియు

ప్రజాశక్తి - సూళ్లూరుపేట



మున్సిపల్ కార్మికులను పర్మినెంట్ చేయాలని, అప్కాస్ పర్మినెంట్ ఉద్యోగులుగా జీతభత్యాలు, లీవ్ ఎన్కాష్మెంటు గ్రాట్యుటీ పెన్షను ఇవ్వాలని, కార్మికులందరికీ హెల్త్ అలవెన్స్ ప్రకటించాలని, కరోనా టైములో పని చేసిన వారిని పనిలో కొనసాగించాలని, క్లాప్ డ్రైవర్లకు రూ. 18,500 నెల వేతనము ఇవ్వాలని డిమాండ్ చేశారు. తమ డిమాండ్లను ఈనెల 21లోపు ప్రభుత్వానికి విన్నవించామని, పరిష్కరించని పక్షంలో సమ్మెకు దిగుతామని హెచ్చరించారు. ర్యాలీ అనంతరం కమిషనర్ నరేంద్రకుమార్‌కు వినతిపత్రం అందించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కార్మికుల అధ్యక్షులు ఎస్.సాంబశివయ్య, సిఐటియు నాయకులు బి. పద్మనాభయ్య, మున్సిపల్ కార్మిక అధ్యక్ష కార్యదర్శులు రామయ్య, పళని, చిన్నయ్య, చంగయ్య, శ్రీదేవి, చంగమ్మ తదితరులు పాల్గొన్నారు.

యువత తప్పనిసరిగా ఓటరుగా నమోదవ్వాలి : కలెక్టర్

తిరుపతి టౌన్ : 18 ఏళ్లు నిండిన యువత తప్పనిసరిగా ఓటరుగా నమోదు చేసుకోవాలని కలెక్టర్ కె.వెంకటరమణారెడ్డి అన్నారు. సోమవారం శ్రీ పద్మావతి మహిళా విశ్వ విద్యాలయంలో నగర పాలక సంస్థ పరిధిలో స్వీప్ కార్యక్రమంలో భాగంగా విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడారు. ఓటరుగా నమోదు చేసుకుని, ఓటు హక్కు వినియోగించుకుని మంచి నాయకుని ఎన్నుకున్నపుడే రాష్ట్ర భవిష్యత్ బాగుంటుందన్నారు. ఇంకా ఓటరుగా నమోదు కాని విద్యార్థినుల కోసం యూనివర్సిటీకే ఓటరు నమోదు సంబంధిత ఫారాలు పంపుతామని, సదవకాశాన్ని వినియోగించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో వీసీ భారతి, కమిషనర్ హరిత పాల్గొన్నారు.

రోగులకు పండ్లు పంపిణీ

తిరుపతి టౌన్ : తిరుపతిలోని మెటర్నటీ హాస్పిటల్ ఆవరణలో తిరుపతి లయన్స్ క్లబ్బు అధ్యక్షులు బి .మునికృష్ణ నాయుడు, లయన్స్ క్లబ్ తిరుపతి స్మార్ట్ సిటీ అధ్యక్షులు సోమయ్య సంయుక్తంగా హాస్పిటల్ ఆవరణలో రోగులకు, వారి సహాయకులకు ఉచితముగా 500 మందికి అల్పాహారం అందించారు. లయన్స్ క్లబ్ తిరుపతి కార్యదర్శి ముబారక్ భాషా, రాజేంద్రప్రసాద్, మేరీ, పద్మనాభన్ ,స్మార్ట్ సిటీ క్లబ్బు అధ్యక్షులు సోమయ్య పాల్గొన్నారు.

మెరుగ్గా పారిశుధ్య చర్యలు : కమిషనర్

తిరుపతి టౌన్ : నగరంలో పారిశుధ్య పనులు మరింత మెరుగ్గా చేపట్టాలని నగరపాలక సంస్థ కమిషనర్ హరిత ఐఏఎస్ అన్నారు. సోమవారం నగరపాలక సంస్థ కార్యాలయంలో జరిగిన డయల్ యువర్ కమిషనర్, స్పందన కార్యక్రమంలో కమిషనర్ పాల్గొని ప్రజల నుండి వినతులు స్వీకరించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ డయల్ యువర్ కమిషనర్ కు 16, స్పందనలో 17 వినతులు వచ్చాయన్నారు. ఈ కార్యక్రమంలో ఉప కమిషనర్ చంద్రమౌళీశ్వర్ రెడ్డి, సూపరింటెండెంట్ ఇంజినీర్ మోహన్, రెవెన్యూ ఆఫీసర్ కే.ఎల్.వర్మ, సేతుమాదవ్ ఉన్నారు.

4న రాగిరేకుల టెండర్‌కమ్ వేలం

ప్రజాశక్తి - తిరుపతి సిటీ

తిరుమల శ్రీవారి ఆలయంతో పాటు ఇతర అనుబంధ ఆలయాలకు హుండి ద్వారా భక్తులు కానుకగా సమర్పించిన సిల్వర్ కోటెడ్ రాగి రేకులు జనవరి 4న టెండర్ కమ్ వేలం (ఆఫ్‌లైన్) వేయనున్నారు. ఇందులో సిల్వర్ కోటెడ్ రాగి రేకులు (5,400 కేజీలు) -27 లాట్లు వేలానికి ఉంచారు. ఇతర వివరాలకు తిరుపతిలోని హరేరామ హరేకృష్ణ రోడ్డులో గల టీటీడీ మార్కెటింగ్ కార్యాలయం (వేలం) 0877-2264429 నంబర్లలో సంప్రదించాలని విజ్ఞప్తి చేశారు.

విద్యుత్ కాంట్రాక్ట్ కార్మికుల ధర్నా

ప్రజాశక్తి -తిరుపతి టౌన్

రాష్ట్రంలోని విద్యుత్ కాంట్రాక్ట్ కార్మికులను రెగ్యులరైజ్ చేయాలని, ఉద్యోగ భద్రత కల్పించాలని, తెలంగాణలోలా డైరెక్ట్ పేమెంటు ఇవ్వాలని డిమాండ్ చేస్తూ తిరుపతి ఎస్పీడీసీఎల్ ఎస్ఇ కార్యాలయం వద్ద యునైటెడ్ ఎలక్ట్రిసిటీ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ (సిఐటియు) ఆధ్వర్యంలో జిల్లాలోని విద్యుత్ కాంట్రాక్ట్ కార్మికులు ధర్నా నిర్వహించారు. సోమవారం స్థానిక శ్రీనివాసపురంలోని ఎస్పీడీసీఎల్ సూపరింటెండెంట్ ఇంజనీర్ కార్యాలయం వద్ద యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి టి. కుమార్ అధ్యక్షతన ధర్నా జరిగింది. ఈ ధర్నాను ఉద్దేశించి సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి కందారపు మురళి ప్రసంగించారు. రాష్ట్రంలోని వేలాదిమంది విద్యుత్ కాంట్రాక్ట్ కార్మికులకు వైసీపీ ప్రభుత్వం ద్రోహం చేసిందని, ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీలను విస్మరించి రాష్ట్రంలోని విద్యుత్ కార్మికులను వేధింపులకు గురిచేస్తోందని ఆరోపించారు. విద్యుత్ కార్మికులను ఎన్నికలకు ముందు రెగ్యులరైజ్ చేస్తామని చెప్పిన ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అధికారంలోకి వచ్చాక అవకాశవాదంగా వ్యవహరిస్తున్నారని ఆరోపించారు. 141 జీఓ కింద రెగ్యులరైజ్ చేస్తామని చెప్పి ఆ పరిధిలోకి విద్యుత్ కార్మికులు రారని మోసపూరితంగా వ్యవహరించారని అన్నారు. విద్యుత్ రంగాన్ని అదానీలకు అప్పజెప్పి కాంట్రాక్ట్ కార్మికులకు, ఉద్యోగులకు, ప్రజలకు తీరని నష్టం చేస్తున్నారని విమర్శించారు. జగన్మోహన్ రెడ్డి, బిజెపి సంయుక్త విధానాలతో విద్యుత్ రంగం లక్షా28 వేల కోట్ల అప్పుల్లో మునిగిపోయిందని గుర్తు చేశారు. జగన్మోహన్ రెడ్డి అధికారంలోకి వచ్చాక ఎనిమిది సార్లు విద్యుత్ ఛార్జీలను పెంచారని, కాంట్రాక్ట్ కార్మికులకు వేతనాలు పెంచకపోవడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. తెలంగాణలో స్కిల్డ్ కార్మికులకు కనీస వేతనం 43 వేలకు పైగా ఇస్తుంటే రాష్ట్రంలో 26 వేల రూపాయలు మాత్రమే చెల్లిస్తున్నారని గుర్తు చేశారు. నూతన షిఫ్ట్ ఆపరేటర్లకు వేతనాలు పెంచలేదని, స్మార్ట్ మీటర్ల రాకతో మీటర్ రీడర్ల ఉద్యోగ భద్రత ప్రశ్నార్థకమైందని, బిల్ కలెక్షన్ ఏజెంట్లకు ఎన్ పీ ఏం కార్మికులకు, విద్యుత్ స్టోర్ హమాలీలకు, పీస్ రేట్ విధానాన్ని రద్దుచేసి కనీస వేతనం నిర్ణయించాలని కోరారు. ఆఖరుకు మహిళా ఉద్యోగులకు సెలవులు ఇవ్వడంలోనూ వివక్ష కొనసాగుతుందనిగుర్తు చేశారు. జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం కాంట్రాక్టు కార్మికుల పట్ల తన వైఖరి మార్చుకోని పక్షంలో రాష్ట్రవ్యాప్తంగా పెద్ద ఎత్తున ఉద్యమించి, సమ్మెకు వెళ్లాల్సి వస్తుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పర్మినెంట్ ఉద్యోగుల సంఘం నేత శివప్రసాద్ రెడ్డి, కాంట్రాక్ట్ కార్మికుల సంఘం జిల్లా అధ్యక్షుడు నారాయణ, నేతలు ప్రసాద్, సుదర్శన్ బాబు, సోమ సుందరం, రవి, భార్గవ్, అల్లిముత్తు, శివారెడ్డి, ఖదీర్ తదితరులు పాల్గొన్నారు.


ఎస్ఇ కార్యాలయం వద్ద నిరసన

సిఎండి సంతోష రావుకు వినతి

ధర్నా అనంతరం తమ సమస్యలపై ప్రభుత్వానికి లేఖ రాయమని కోరుతూ సంఘ నేతలు సి ఎం డి సంతోష్ రావు, డైరెక్టర్ సుబ్బరాజు, సిజిఎం హెచ్ఆర్ డి రమాదేవి, ఎస్ఇ కష్ణారెడ్డి లను కలసి వినతి పత్రాలు సమర్పించారు.

రేపు చంద్రగిరిలో 'వైఎస్సార్ మెగా జాబ్ మేళా'

ప్రజాశక్తి - క్యాంపస్ : చంద్రగిరి నియోజకవర్గంలో నిరుద్యోగ యువతీ, యువకులకు ఉద్యోగ అవకాశాలు కల్పించేందుకు సంకల్పించామని తుడ ఛైర్మన్, చంద్రగిరి ఎమ్మెల్యే అభ్యర్థి చెవిరెడ్డి మోహిత్ రెడ్డి పేర్కొన్నారు. ఈ నెల 20వ తేదీ బుధవారం చంద్రగిరి బజారు వీధిలోని పాఠశాల వేదికగా "వైఎస్సార్ మెగా జాబ్ మేళా" నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ సువర్ణ అవకాశాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. మునుపెన్నడూ లేని విధంగా ఈ జాబ్ మేళాలో 33 మల్టీ నేషనల్ కంపెనీలు పాల్గొంటాయన్నారు. 3,500 మంది నిరుద్యోగ యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించనున్నట్లు వెల్లడించారు. ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి సూచనల మేరకు మెగా జాబ్ మేళా కు విచ్చేసే యువతకు ఎటువంటి అసౌకర్యాలు కలగకుండా పకడ్బందీగా ఏర్పాట్లు చేశామన్నారు. ఈ మేళాలో పదవ తరగతి నుండి ఇంటర్, బీటెక్, ఎంబీఏ విద్యార్హత కలిగిన ప్రతి నిరుద్యోగ యువతకు ఉద్యోగ అవకాశాలు ఉన్నాయన్నారు. వేతనం రూ.15 వేల నుండి రూ.50 వేల వరకు ఇచ్చే ఉద్యోగ అవకాశాలు కలవన్నారు. ఈఎస్ఐ, ఈపీఎఫ్ సౌకర్యం కల్పించే అవకాశం ఉన్న కంపెనీలను మాత్రమే ఆహ్వానించినట్లు వివరించారు. ఈ జాబ్ మేళాను సద్వినియోగం చేసుకొని నిరుద్యోగ యువత ఆర్థికంగా అభివృద్ధి సాధించాలని ఆకాంక్షించారు. ఈ నెల 20వ తేదీ ఉదయం 8 గంటలకు ప్రారంభమయ్యే వైఎస్సార్ మెగా జాబ్ మేళాకు అర్హత ధ్రువపత్రాలతో తరలిరావాలని కోరారు. యువత ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని వైఎస్సార్ మెగా జాబ్ మేళాను జయప్రదం చేయాలన్నారు.

ఆరోగ్యశ్రీ పరిధి పెంపు హర్షణీయం: వైసిపి

ప్రజాశక్తి -వెంకటగిరి : ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఆరోగ్యశ్రీ పేదలకు కార్పొరేట్ వైద్యం అందించే విధంగా 25 లక్షలకు పెంచడం హర్షణీయమని ఆంధ్రప్రదేశ్ కమిటీ డెవలప్మెంట్ బోర్డ్ డైరెక్టర్, తిరుపతి జిల్లా వైసిపి అధ్యక్షులు నేదురుమల్లి రామ్ కుమార్ రెడ్డి సోమవారం అన్నారు. మున్సిపల్ కార్యాలయంలో ముఖ్యమంత్రి వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్న అనంతరం రామ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ పేదలకు మెరుగైన వైద్య సేవలు చేయుంచు కోవడం ముఖ్యమంత్రి మంచి ఆలోచనతో ఈ పథకాన్ని ప్రవేశపెట్టడం పేదలకు ఒక వరమన్నారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో మున్సిపల్ చైర్ పర్సన్ నక్క భానుప్రియ, వైస్ చైర్మన్ చాకలి బాలయ్య, కౌన్సిలర్లు, మున్సిపల్ కమిషనర్ వెంకట్రామయ్య పాల్గొన్నారు.

వృద్ధాశ్రమంలో అన్నదానం

ప్రజాశక్తి - గూడూరు రూరల్ : గుడూరు పట్టణంలోని గమళ్ల పాలెంలోని ఓం శ్రీ సాయి రాం వృద్ధాశ్రమంలో మయూరి శ్యామ్ యాదవ్ ఆధ్వర్యంలో సోమవారం అన్నదానం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అన్ని దానాలలో కెల్లా అన్నదానం గొప్పది అన్నారు. ప్రతి ఒక్కరూ సేవా దృక్పథాన్ని అలవర్చు కోవాలన్నారు.

టాస్క్ ఫోర్స్ దాడులు

ఎర్రచందనం దొంగలు అరెస్ట్

ప్రజాశక్తి -సత్యవేడు: సత్యవేడు మండలం ఇందిరా నగర్ సమీపంలో ఓ ప్రైవేటు లైసెన్స్ ఎర్ర చందనం గోడౌన్ లో తమిళనాడుకు చెందిన ఎర్రచందనం స్మగ్లర్లు ఎర్రచందనం దొంగలు దొంగలించి లారీలో వేసుకొని వెళుతుండగా సినీ ఫక్కీలో వారిని వెంబడించి దాడులు చేసి లారీతో సహా నాలుగు టన్నుల పైగా ఎర్రచందనం దుంగలను స్వాధీనం చేసుకోవడంతో పాటు 16 మంది ఎర్రచందనం స్మగ్లర్లను అదుపులోకి తీసుకున్నారు. అందులో తమిళనాడుకు చెందిన ఒక ప్రభుత్వ ఉద్యోగి కూడా ఉన్నట్లు సమాచారం. అప్పుడప్పుడు ఎర్రచందనం గోడౌన్ కాపలా దారులను బెదిరించి వారిని కట్టేసి తమిళనాడుకు చెందిన ఎర్రచందనం దొంగలు దాడులు చేసి ఎర్రచందనం దుంగలను తీసుకెళ్లేవారు. ఈ సమాచారం అందుకున్న టాస్క్ఫోర్స్ అధికారులు వారం రోజులుగా నిఘావేశారు. ఈ మేరకు దాడిచేసి ఎర్రచందనం దొంగలను అదుపులోకి తీసుకున్నారు. ఈ దాడుల్లో దాదాపు 30 మంది టాస్క్ఫోర్స్ అధికారులు పాల్గొన్నారు. ఈ కేసును స్థానిక పోలీసులకు అప్పగించారు. వివరాలను గోప్యంగా వుంచారు.

21న ట్యాబ్‌లు పంపిణీ

ప్రజాశక్తి -బుచ్చినాయుడు కండ్రిగ: ప్రభుత్వ పాఠశాలల ఎనిమిదవ తరగతి విద్యార్థులకు మరింత మెరుగైన సదుపాయాలతో ట్యాబ్ ల పంపిణీకి సర్వం సిద్ధమైంది. వీటిని ఈ నెల 21వ తేదీ విద్యార్థులకు అందించేందుకు మండల విద్యాశాఖ అధికారులు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు. ఇందులో భాగంగా సోమవారం ట్యాబ్‌లను ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులకు ఎంఇవో మునిసుబ్రమణ్యం పంపిణీ చేశారు. ఆ కార్యక్రమంలో తెలుగు ఉపాధ్యాయులు యువశ్రీ మురళి, శ్రీనివాసులు, పిఇటి మస్తానయ్య పాల్గొన్నారు.

ట్యాబ్‌లు అందిస్తున్న ఎంఇవో మునిసుబ్రమణ్యం

గ్రూప్ 1, 2 పోస్టులు పెంచాలి

విద్యార్థి సంఘాల డిమాండు

ప్రజాశక్తి-శ్రీకాళహస్తి: గ్రూప్ 1, 2 ఉద్యోగాల సంఖ్యను పెంచి రాష్ట్ర ప్రభుత్వం వెంటనే నియామక నోటిఫికేషన్ ఇవ్వాలని వివిధ విద్యార్థి, యువజన సంఘాల నాయకులు ఆర్‌డివోకు సోమవారం వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వివిధ ప్రభుత్వ శాఖల్లో ఖాళీగా ఉన్న 2.35 లక్షల పోస్టులను తక్షణమే భర్తీ చేయాలని కోరారు. ప్రభుత్వ ఉద్యోగాల భర్తీకి ఏపీపీఎస్సీ నోటిఫికేషన్ ఇస్తామన్న ప్రభుత్వ ప్రకటనను స్వాగతిస్తున్నామని, అభ్యర్థుల వయోపరిమితుని 42 సంవత్సరాల నుండి 44కు పెంచాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి కత్తి రవి, ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బండి చలపతి, టీఎన్ఎస్ఎఫ్ లక్ష్మణ్, పిడిఎస్‌యు జాకీర్ పాల్గొన్నారు.

సెమీ క్రిస్మస్ ర్యాలీ నిర్వహిస్తున్న పాస్టర్లు

సెమీ క్రిస్మస్ ర్యాలీ

ప్రజాశక్తి-శ్రీకాళహస్తి: శ్రీకాళహస్తి పాస్టర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సెమీ క్రిస్మస్ ర్యాలీ ఆదివారం నిర్వ హించారు. ఆర్టీసీ బస్టాండ్ నుండి పట్టణ పుర వీధు ల్లో పాస్టర్లు ర్యాలీగా వెళ్లి క్రిస్మస్ విశిష్టతను ప్రజల కు వివరించారు. పది మందికి మంచిని పంచడమే ర్యాలీ ఉద్దేశమన్నారు. రానున్న క్రిస్మస్ వేడుకల్లో ప్రజలు మతాలకు, కులాలకు అతీతంగా పాల్గొనాలని పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో పాస్టర్లు జీవమణి, అంబ్రోస్, రవి డ్యానీ, మణి బాబు, జోసఫ్, ఎలీషా, రఫెల్ పాల్గొన్నారు.

విజయ ఇంగ్లీష్ మీడియం హైస్కూలుకు రాష్ట్ర అవార్డులు

ప్రజాశక్తి-పాకాల: సైన్స్ విషయాలలో మిక్కిలి ప్రతిభ కనపరిచిన విద్యార్థిని విద్యార్థులకు, పాఠశాల ఉపాధ్యా యులు ఏడు రాష్ట్ర స్థాయి అవార్డులు కైవసం చేసుకు న్నారని దామలచెరువు విజయ ఇంగ్లీష్ మీడియం హై స్కూల్ ప్రధానోపా ధ్యాయులు మాధవి తెలిపారు. సోమవారం ఆమె విలేకరులతో మాట్లా డుతూ సైన్స్ విషయాలలో మిక్కిలి ప్రతిభ కనపరిచిన విద్యార్థిని విద్యార్థులను రాష్ట్ర స్థాయికి ఎంపిక చేసి అవార్డులను ప్రదానం చేసే సుగుణ సైన్స్ అకాడమీ, డాక్టర్ చివుకుల హనుమంత రావు ఛారిటబుల్ ట్రస్ట్ గుంటూరు వారి సంయుక్త ఆధ్వర్యంలో మొత్తం ఏడు రాష్ట్రస్థాయి అవార్డు లను విజయ ఇంగ్లీష్ మీడియం హై స్కూల్ యాజమాన్యం కైవసం చేసుకుం దన్నారు. గుంటూరులో ఆదివా రం హిందూ ఇంజి నీరింగ్ కాలేజీలో సుధర్మ ఆడిటోరియం వేదికపై సుగుణ సైన్స్ అకాడమీ, డాక్టర్ చివుకుల హనుమంతరావు ఛారిటబుల్ ట్రస్ట్ఈ అవార్డులను ప్రదానం చేసిందన్నారు. పాఠశాల ప్రధానోపాధ్యా యులు మాధవి ఏపీజే అబ్దుల్ కలాం సేవ పురస్కారం అందుకున్నా రని, పాఠశాల ఉపాధ్యా యులు శంకర్ ఏపీజే అబ్దుల్ కలాం గురు పురస్కారం, ఉపాధ్యాయులు అన్సర్ ఏపీజే అబ్దుల్ కలాం గురు పురస్కారం అందుకు న్నా రన్నారు.

మహిళా వర్సిటీలో వెబినార్

ప్రజాశక్తి - క్యాంపస్ : శ్రీ పద్మావతి మహిళా విశ్వవిద్యాలయం కంప్యూటర్ సైన్స్ విభాగాధిపతి ఎం. ఉషారాణి ఆధ్వర్యంలో ఇంటర్నేషనల్ వెబినార్ ఆన్ శ్రీ పద్మావతి మహిళా విశ్వవిద్యాలయం కంప్యూటర్ సైన్స్ విభాగాధిపతి ఎం. ఉషారాణి ఆధ్వర్యంలో ఇంటర్నేషనల్ వెబినార్ ఆన్ ఎల్లో క్వీన్స్ స్కిల్స్ అను అంశం పైన సోమవారం కంప్యూటర్ సైన్స్ విభాగంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా డాక్టర్ జాబీనా సుల్తానా, కంప్యూటర్ సైన్స్ ఉపాధ్యాయురాలు, కాలేజీ అఫ్ కంప్యూటర్, ఇన్ఫర్మేషన్ సైన్సస్, మజ్ మాః విశ్వావిద్యాలయం, కింగడోమ్ అఫ్ సౌది అరేబియా జూమ్ ఆన్లైన్ ద్వారా విచ్చేసి విద్యార్థులకు కమ్యూనికేషన్ స్కిల్స్, బాడీ లాంగ్వేజ్ప్రాముఖ్యతను, విశిష్టతను వివరించారు.

వైసిపి ఇంటింటి ప్రచారం

ప్రజాశక్తి -ఏర్పేడు: మండలంలోని గ్రామ సచ్చివాలయ పరిధిలో వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమంలో జెండాని ఆవిష్కరించారు. తదనంతరం ప్రజలకి ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఏవిధంగా ఎన్ని విధాలుగా ఎంత వరకు అభివృద్ధి కార్యక్రమాలు జరిగాయని వివరించారు.తరువాత ఇంటింటికి వెళ్లి వారు పొందిన లబ్ది వివరాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల ఇంచార్జి గున్నెరి కిషోర్ రెడ్డి,మండల అధ్యక్షులు కునాటి రమణయ్య యాదవ్ , సింగల్ విండో చైర్మన్ జనార్ధన్ యాదవ్ , దామోదర్ రెడ్డి, పల్లం సర్పంచ్ గోపాల్ యాదవ్, శివ, వెంకటేష్, అంజిమేడి శివ, బాల ప్రసాద్ యాదవ్, వై వెంకటేశ్వరావు, అశోక్, వైసిపి నాయకులు, గ్రామస్తులు, ,వైసీపీ కార్యకర్తలు పాల్గొన్నారు.

ఆర్ఆర్ఎంఎం పట్టణ కమిటీ ఎంపిక

ప్రజాశక్తి-శ్రీకాళహస్తి: రాధా-రంగా మిత్ర మండలి పట్టణ కమిటీని సోమవారం ఎన్నుకున్నారు. ఆ మండలి శ్రీకాళహస్తి నియోజకవర్గ అధ్యక్షుడు సిద్దులుగారి ప్రసాద్, పట్టణ అధ్యక్షుడు పగడాల ప్రతాప్ ఆధ్వర్యంలో కమిటీ నియామకం జరిగింది. ప్రధాన కార్యదర్శిగా కొట్టే అనిల్ కుమార్, సహాయ కార్యదర్శిగా సతీష్ కుమార్, కోశాధికారిగా సుధాకర్, సలహా మండలి సభ్యులుగా పగడాల సుధాకర్, పర్వతాల నవనీతయ్య, వెంకట ప్రసాద్ నియమితులయ్యారు. రాధా-రంగా ఆశయాల సాధన కోసం సమంత పాటుపడతామని నూతన కమిటీ సభ్యులు తెలిపారు.

ఎన్‌సిసి శిక్షణకు విద్యార్థుల ఎంపిక

ప్రజాశక్తి - పిచ్చాటూరు: పిచ్చాటూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో తిరుపతి ఫైవ్ ఆంధ్ర బాలికల బెటాలియన్ వారు లెఫ్ట్ నెంట్ కెల్ నెల్ అనుజ్ వాద్వ, అజిత్ కుమార్ జా, రమేష్ పర్యవేక్షణలో 8వ తరగతి విద్యార్థులను 50 మందిని ఎన్‌సిసి శిక్షణకు ఎంపిక చేసినట్లు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులు చదువుతో పాటు ఎన్‌సిసి కార్యక్రమాల్లో పాల్గొంటే ప్రతి విద్యార్థికి క్రమశిక్షణ,ఆరోగ్యం మెరుగుపడుతుందన్నారు. నేటి సమాజంలో ఎన్‌సిసి ద్వారా విద్యార్థులకు ఉద్యోగ అవకాశాల్లో ప్రత్యేక కోటా ఉంటుందన్నారు.అంతేకాకుండా ఎంతో మంది విద్యార్థులు ఎన్‌సిసి కోటాలో అన్ని సౌకర్యాలు కలిగి ఉన్న కళాశాలలో సీట్లు సాధించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎన్‌సిసి సిటిఓ మీరా కుమారి, అములు, ఉపాధ్యాయులు సుబ్రమణ్యం, పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

శ్రీ విద్యానికేతన్‌కు ఏపి 2వ బెస్ట్ కో-ఎడ్ స్కూల్ టైటిల్

ప్రజాశక్తి -తిరుపతి సిటీ : శ్రీ విద్యానికేతన్ ఇంటర్నేషనల్ స్కూల్ ఏపీ రెండవ బెస్ట్ కో ఎడ్ స్కూల్ టైటిల్ దక్కించుకుందని వాస్ స్కూల్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ వినయ్ మహేశ్వరి తెలిపారు. సోమవారం విలేకరులతో మాట్లాడుతూ ఎడ్యుకేషన్ వరల్డ్ ద్వారా ప్రదానం చేసిన ఆంధ్రప్రదేశ్లోని 2వ అత్యుత్తమ -25 స్కూల్గా శ్రీ విద్యానికేతన్ ఇంటర్నేషనల్ స్కూల్ ఎంపిక కావడం సంతోషకరమన్నారు. ఉన్నత - నాణ్యత గల విద్యను అందించ డానికి, ఈ అవార్డు నిదర్శనం అన్నారు. విద్యార్థులకు మరింత నాణ్యమైన విద్యను అందించేందుకు, విద్యార్థులు ఉన్నతమైన శిఖరాలు చేరుకునేలా ఎదిగేందుకు అవసరమైన విద్య బోధన అందించేందుకు ఇలాంటి అవార్డుల ద్వారా మాలో మరింత బాధ్యతలు పెంచుతుం దన్నారు. ఇందుకు సహకరించిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు.

ప్రతి ఒక్కరి ఆరోగ్యమే లక్ష్యం

-స్వచ్ఛఆంధ్ర చైర్‌పర్సన్ పోణకా దేవసేనమ్మ

ప్రజాశక్తి - గూడూరు టౌన్ : పేదవాడి ఆరోగ్య శ్రీ కార్డు 5లక్షలనుండి 25లక్షలవరకు పెంచుతూ రాష్ట్ర ముఖ్య మంత్రి జగన్మోహన్ రెడ్డి నిర్ణయం తీసుకున్నారు. ఈ మేరకు తాడేపల్లిలోని క్యాంపు కార్యాలయం నుండి సీఎం జగన్ వీడియో కాన్ఫరెన్స్ ద్వారా కొత్త ఫీచర్లతో స్మార్ట్ ఆరోగ్య శ్రీ కార్డులను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా గూడూరు పట్టణంలోని షాదీమంజిల్ లో వీడియో కాన్ఫరెన్స్ లో స్వచ్ఛఆంధ్ర ఛైర్‌పర్సన్ పోణకా దేవసేనమ్మ, కమిషనర్ వెంకటేశ్వర్లు పాల్గొని వీక్షించారు. అనంతరం అక్కడ ఏర్పాటుచేసిన సమావేశంలో స్వచ్ఛఆంధ్ర చైర్ పర్సన్ పోణకా దేవసేనమ్మ మాట్లాడుతూ..అందరూ ఆరోగ్యంగా ఉండాలని, వారి కాళ్లపై నిలబడాలన్నదే సీఎం జగన్మోహన్ రెడ్డి కోరిక అని తెలిపారు. 5లక్షలనుండి 25లక్షలకు ఆరోగ్య శ్రీ కార్డుల పరిమితిని పెంచారని,ప్రతి ఒక్కరి ఆరోగ్యంపై ఆయన దృష్టి పెట్టారన్నారు. వచ్చేనెల ఒకటో తేదీనుండి

పింఛను మూడువేల రూపాయల వంతున అందచేస్తారని పేర్కొన్నారు. ఒకప్పుడు పింఛను కోసం క్యూలో నిలిబడాల్సిన పరిస్థితి ఉండేదని గుర్తుచేశారు. ప్రస్తుతం ఇంటి వద్దకే పింఛన్లు ఇస్తున్నారన్నారు. వాలంటీరు, సచివాలయ వ్యవస్థ ద్వారా ప్రజలకు ఎంతో మేలు జరుగుతోందని, సంక్షేమ పథకాలు అందుతున్నాయన్నారు. పేదలకు సేవచేస్తున్న జగన్మోహన్ రెడ్డిని మళ్లీ ముఖ్యమంత్రిని చేసుకోవాలని ఆమె పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు సురేష్ రెడ్డి, గోపాల్ యాదవ్, జమళ్ళ వాసు,సాయి, ఇమ్రాన్, సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు పాల్గొన్నారు.

మాజీ కౌన్సిలరు జానీబాషా మృతి

ప్రజాశక్తి-శ్రీకాళహస్తి: శ్రీకాళహస్తి పురపాలక సంఘం మాజీ కౌన్సిలరు, కాంగ్రెస్ ఉమ్మడి చిత్తూరు జిల్లా అధికార ప్రతినిధి షేక్ జానీ బాషా (65) సోమవారం అనారోగ్యంతో మృతి చెందారు. ఈయన భౌతిక కాయానికి కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డాక్టర్ సముద్రాల బత్తెయ్యనాయుడు ఆ పార్టీ జెండా కప్పి నివాళులు అర్పించారు.

పస్తులతో వున్నాం.. ఆదుకోండి..

తుపాను బాధితుల నిరసన

ప్రజాశక్తి - బాలాయపల్లి : తుపాన్ వల్ల నష్టపోతే ఇంతవరకు తమకు ఆర్థిక సాయం అందించ లేదని మండలంలోని జయంపు గ్రామస్తులు సోమవారం తహశీల్దార్ కార్యాలయం వద్ద నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తుపాన్ కారణంగా తమ ఇళ్లన్నీ కురిసి మూడు రోజులు పాటు పస్తులు ఉన్నామని చెప్పారు. ప్రభుత్వం అధికారులు తుపాను నష్టం జరిగిన వారికి ఆర్థిక సాయం అందించకుండా బడా బాబులకు ఆర్థిక సాయం అందించారని ఆవేదన వ్యక్తం చేశారు. తమను అధికారులు పట్టించుకోలేదని తెలిపారు. దళితవాడలో నీళ్ల వచ్చి అస్తవ్యస్తమైతే రెవెన్యూ అధికారులు పట్టించు కోలేదని ఆవేదనద వ్యక్తం చేశారు. జిల్లా అధికారులు స్పందించి వెంటనే తమకు న్యాయం చేయాలని కోరారు. అనంతరం తహశీల్దార్ కు వినతిపత్రం అందించారు.

ఎంఎస్ఎంఇ జిల్లా కోర్ కమిటీ మెంబరుగా పార్థసారథి రెడ్డి

ప్రజాశక్తి -ఏర్పేడు: కేంద్ర ప్రభుత్వం ఎంఎస్ఎంఇ మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలోని ఎంఎస్ఎంఇ ప్రమోషన్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా వారు తిరుపతి జిల్లా కోర్ కమిటీ మెంబర్ గా ఏర్పేడు మండలం చిందేపల్లి గ్రామానికి చెందిన గంగలపూడి పార్థసారథి రెడ్డి ని 3 సంవత్సరాల కాల పరిమితితో నియమిస్తూ ఢిల్లీ కార్యాలయం నుండి ఉత్తర్వులు జారీ చేశారు. కేంద్ర ప్రభుత్వం దేశీయంగా ఉత్పాదకత పెంచా లన్న ఉద్దేశంతో సూక్ష్మ, చిన్న, మధ్యతరహా పరిశ్రమ లను ప్రోత్సహించడం కోసం వాటి ఏర్పాటుకు శిక్షణ ఇవ్వడం, రుణాలు ఇవ్వడం, సబ్సిడీని కల్పించడం, మార్కె టింగ్ సదుపాయాలు కల్పించడం వంటి సదుపాయాలను ఎంఎస్ ఎం ఈ శాఖ ఆధ్వర్యంలో చేస్తోంది. దీన్ని గ్రామీణ ప్రాంతా లలోని ప్రోత్సాహకులకు చేరువ చేయడానికి ఎంఎస్ఎంఈ పిసిఐ ఏర్పాటుచేసి స్టేట్ కమిటీలు, డిస్ట్రిక్ట్ కమిటీలను ఏర్పాటు చేస్తోంది. ఇందులో భాగంగా తిరుపతి డిస్ట్రిక్ట్ కోర్ కమిటీ మెంబరుగా గంగలపూడి పార్థసారథి రెడ్డిని ఎంపిక చేసింది.

విద్యార్థిని కవితకు ప్రజ్ఞా పురస్కారం

ప్రజాశక్తి - పుత్తూరు టౌన్ : ప్రజ్ఞ పురస్కారం -2023 ల రాష్ట్ర స్థాయి పోటీల్లో ఎస్ ఆర్ ఎస్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థిని డి ఎస్ కవిత ద్వితీయ స్థానం పొందింది. ప్రిన్సిపాల్ డాక్టరు జి. శ్రీనివాసులు రెడ్డి, అధ్యాపకులు ఆ విద్యార్థిని సోమవారం అభినందించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ శ్రీనివాసులు మాట్లాడుతూ ' విద్యార్థి దశలో కష్ట పడి చదివితే మంచి భవిష్యత్తు ఉంటుందన్నారు. ఇటీవల ప్రభుత్వ డిగ్రీ కళాశాలల విద్యార్థిని విద్యార్థులకు ఏపీ ప్రభుత్వ కళాశాల విద్యా శాఖ 'ప్రజావార్షిక' ఉత్సవాలను ప్రతిష్టాత్మకంగా నిర్వ హించిందని, ఇందులో భాగంగా రాష్ట్రవ్యాప్త ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థుల్లో అత్యధికంగా మార్కులు సాధించిన వారికి గత శనివారం అనంతపురం ప్రభుత్వ ఆర్ట్స్ కళాశాలలో.ప్రజ్ఞా పురస్కారాలను అందించారని బీకాం (జనరల్) లో రాష్ట్ర స్థాయిలో ఎస్ఆర్ఎస్ ప్రభుత్వ అగ్ర కళాశాల, పుత్తూరు విద్యార్థిని ద్వితీయ స్థానం పొంది కళాశాల విద్యాశాఖ కమిషనర్ పోలా భాస్కర్ చేతుల మీదుగా జ్ఞాపిక, ప్రశంసాపత్రం అందుకున్నారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్, అధ్యా పకులు కవితను అభినందించారు. ఈ కార్యక్రమంలో టి నరసింహు లు, ఏ.దేవకి, వి. వాసవి పాల్గొన్నారు.

వైద్య రంగంలో ఫార్మాసిస్టులదే కీలక పాత్ర

ప్రజాశక్తి -రామచంద్రపురం: వైద్య రంగంలో ఫార్మసిస్టు లదే కీలకపాత్ర అని బెంగళూరుకు చెందిన కృపానిధి ఫార్మసీ కాలేజ్ అకడ మిక్ డైరెక్టర్ ప్రొఫెసర్ ఎండి కర్వేకర్ అన్నారు. సోమవారం మండలం లోని వెంకట్రామా పురం గ్రామంలోని సెవెన్ హిల్స్ ఫార్మసీ కాలేజ్‌లో 'డిజైన్ క్రిటికల్ థింకింగ్ అండ్ ఇన్నోవేషన్ డిజైన్ ఇన్ ఆనలిటికల్ కెమిస్ట్రీ' అంశంపై వర్క్ షాప్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ వైద్య రంగంలో ఫార్మసీ విద్యార్థులకు ఉద్యోగ అవకాశాలు మెండుగా లభిస్తాయన్నారు. కోయంబత్తూరుకు చెందిన కే ఎం సి హెచ్ ఫార్మసి కాలేజ్ ప్రిన్సిపల్ డాక్టర్ ఏ రాజశేఖర్ మాట్లాడుతూ ఫార్మసీ విద్యార్థులు ఆత్యాధునిక పరిశోధనలు చేసి నూతన ఔషధాల తయారీపై మక్కువ చూపాలన్నారు. సెవెన్ హిల్స్ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఎం నిరంజన్ బాబు మాట్లాడుతూ విద్యార్థులు నూతన ఆవిష్కరణల అధ్యయనానికి త్వరగా చూపాలన్నారు. ఫార్మసీ విద్యార్థులు వైద్య రంగంలో అంది వచ్చే ఉపాధి అవకాశాలను సద్విని యోగం చేసు కోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కళాశాల కరస్పాండెంట్ ఎం సుమలత, బోధన, బోధ నేతర సిబ్బంది, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ప్రొఫెసర్ ఎండి కర్వేకర్

మంచి కార్యకర్తను కోల్పోయాం: టిడిపి

ప్రజాశక్తి -దొరవారిసత్రం: టిడిపి మంచి కార్యకర్తను కోల్పోయిందని ఆ పార్టీ తిరుపతి పార్ల మెంటు ప్రధాన కార్యదర్శి వేనాటి. సతీష్ రెడ్డి ఆవేదన చెందారు. సోమవారం దొరవారి సత్రం మండలంలోని బూదూరు గ్రామంలో ఆల్వారు శీనయ్య (75) మృతి చెందాడు. ఆయన భౌతిక కాయాన్ని సందర్శించి సతీష్‌రెడ్డి శ్రద్ధాంజలి ఘటించారు. బూదూరులో 20 ఏళ్లుగా పార్టీలోనే ఉంటూ, పార్టీ కార్యకలాపాల్లో చురుకుగా పాల్గొన్న ఆయన లేని లోటు తీరని దన్నారు. మృతుని కుటుంబాన్ని పరామర్శించి ఓదార్చారు. గత సర్పంచ్ ఎన్నికల్లో టిడిపి అభ్యర్థి గెలుపునకు ఆయన ఎంతో కృషి చేశారన్నారు. ఈ కార్యక్రమంలో క్యాడర్ గునకల చంద్రయ్య, యాతపల్లి చంద్రశేఖర్ రెడ్డి, మండలపు బొబ్బిలి నాయుడు, సర్పంచ్ నల్లపాటి చెంగయ్య , నాయకులు పాల్గొన్నారు.

సంక్షేమ పథకాలతో అన్నివర్గాల అభివృద్ధి: చెవిరెడ్డి మోహిత్ రెడ్డి

ప్రజాశక్తి-చిన్నగొట్టిగల్లు: సంక్షేమ పథకాల అమలుతోనే అన్ని వర్గాల అభివృద్ధి సాధ్యమని తుడ ఛైర్మన్, చంద్రగిరి అభ్యర్థి చెవిరెడ్డి మోహిత్ రెడ్డి పేర్కొన్నారు. 'జగనన్నే ఎందుకు కావాలి" మూడు రోజుల కార్యక్రమంలో భాగంగా చెవిరెడ్డి మోహిత్ రెడ్డి సోమవారం చిన్నగొట్టిగల్లు లో వైఎస్సార్ విగ్రహానికి పూలమాల వేసి పార్టీ జెండా ఆవిష్కరించారు. అనంతరం ఎంపిపి బాలం యుగంధర్ రెడ్డి అధ్యక్షతన ముగింపు సభ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపిపీ యుగంధర్ రెడ్డి, వైస్ ఎంపీపి దామోదర్ రెడ్డి, డిసిఎంఎస్ ఛైర్మన్ సహదేవ రెడ్డి, కన్వీనర్ గురు శంకర్, మండల కన్వీనర్ కొండారెడ్డి, మైనార్టీ నాయకులు కదీర్ ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో మండల వైసిపి నాయకులు పాళెం నరసింహారెడ్డి పాల్గొన్నారు.

In the Court of the Principal Junior Civil Judge : Gudur

O.S.No. 360 / 2021

Gandavarapu Srinivasulu Reddy - Plaintiff

Vs

1. Yaddala Sankaramma and others - Defendants

Notice

To,
D2. **Yaddala Narendra Reddy,** S/o **Subba Reddy,** Residing at Thippavarappadu Village, Gudur Mandal, SPSR Nellore District.
D3. **Yaddala Surendra Reddy,** S/o **Subba Reddy,** Residing at Mandalapuri Village, Gudur Mandal, SPSR Nellore District.

పై నెంబరున వాది పై తెలిపిన కోర్టులో మీపై దావా దాఖలు చేసియున్నారు. సదరు దావాలో మీకు నోటీసు నిమిత్తం **తే22-01-2024ది** కి వాయిదా వేసియు న్నారు. కావున వాయిదా రోజు ఉదయం **10.30** గంటలకు మీరు స్వయంగా గానీ లేదా వకీలు ద్వారా గానీ పై తెలిపిన కోర్టు లో హాజరై ఆక్షేపణలు తెలుపుకోవలసినది. లేని యెడల కేసు మీ పరోక్షమున తీర్మానించబడును.

బొమిడి సంజీవయ్య బి.ఎ., బి.ఎల్.,
వాది తరపు న్యాయవాది, గూడూరు.
సెల్: **94403 77805**

ఓటు హక్కుపై అవగాహన

ప్రజాశక్తి - పుత్తూరు టౌన్: పట్టణంలో ఓటు హక్కు పై అవగాహన, ర్యాలీ పుత్తూరు మున్సిపల్ కమిషనర్ కేఎల్ఎన్ రెడ్డి ఆధ్వర్యంలో సోమవారం నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ముఖ్య అతిథిగా నగిరి ఆర్డీవో సృజన పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ సిబ్బంది, వాలంటీర్లు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

యువగళం ముగింపు సభకు తరలిరండి: టిడిపి

ప్రజాశక్తి - పుత్తూరు టౌన్: యవగళం ముగింపు సభకు తరలి రావాలని టిడిపి పట్టణ అధ్యక్షులు గాలి జీవరత్నం నాయుడు, ప్రధాన కార్యదర్శి ఎన్ఎన్ధనపాల్ పేర్కొన్నారు. పుత్తూరు పట్టణ టిడిపి కార్యాలయంలో విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ ఈ నెల 20వ తేదీన విజయనగరం జిల్లా భోగాపురం మండలం పోలిపల్లిలో నిర్వహించనున్న యువగళం ముగింపు సభకు అధిక సంఖ్యలో తరలి వచ్చి జయప్రదం చేయాలని కోరారు. టిడిపి ఆధ్వర్యంలో ఈ నెల 19వ తేదీన ప్రత్యేక రైళ్ల సౌకర్యం కల్పించిందన్నారు. 00700 నంబరుతో చిత్తూరు నుంచి వచ్చే ప్రత్యేక రైలు రేణిగుంట రైల్వేస్టేషన్‌కు 19వ తేదీ మధ్యాహ్నం 1.30 గంటలకు బయలు దేరుతుందని, 00702 నంబరు గల ప్రత్యేక రైలు 19వ తేదీ మధ్యాహ్నం 2 గంటలకు తిరుపతి రైల్వే స్టేషన్ నుంచి బయలుదేరుతుందని తెలిపారు. వీరందరికీ రాత్రి భోజనం రైలులోనే ఏర్పాటు చేశామని తెలిపారు. ఇవే రైళ్లు సభ ముగిసిన తర్వాత తిరుగుప్రయాణం అవుతాయని తెలిపారు.

బుచ్చినాయుడు కండ్రిగ: యువగళం పాదయాత్ర ఈ నెల 20వ తేదీ ముగుస్తుందని ఈ సందర్భంగా నిర్వహించే భారీ సభలో పాల్గొనేందుకు సత్యవేడు నియోజకవర్గ టిడిపి ఇన్‌ఛార్జ్ హెలెన్ ,హేమలత ఆధ్వర్యంలో టిడిపి నాయకులు ,కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు , ప్రజలు భారీగా తరలి వచ్చి జయప్రదం చేయాలని బుచ్చినాయుడు కండ్రిగ మండల టిడిపి అధ్యక్షులు యం సుధాకర్ నాయుడు కోరా రు. ఈ కార్యక్రమం లో టిడిపి క్లస్టర్ టీ కన్నయ్య నాయుడు, రమణ య్య యాదవ్, గోపికృష్ణ, రాఘవులు పాల్గొన్నారు.

శ్రీకాళహస్తి: ఈ నెల 20వ తేదీ నిర్వహించనున్న 'యువగళం' ముగింపు సభకు అభిమానులు తరలి రావాలని టీడీపీ పట్టణ అధ్యక్షులు విజయకుమార్ విజ్ఞప్తి చేశారు. పట్టణంలోని ఎన్టీఆర్ భవన్ లో సోమవారం ఆయన విలేకరులతో మాట్లాడారు. శ్రీకాళహస్తి నియోజకవర్గం నుంచి 2వేల మంది ఈ సభకు వెళుతున్నట్లు విజయకుమార్ తెలిపారు. టీడీపీ నేతలు చెంచయ్య నాయుడు, రావిళ్ల మునిరాజానాయుడు, రెడ్డివారి గురవారెడ్డి, పొన్నారావు, పోలూరు శ్రీనివాసులురెడ్డి, సుబ్బయ్య, మునిరాజా యాదవ్, దారా పాండు పాల్గొన్నారు.

బహిరంగ ప్రకటన

ఇందుమూలముగా యావన్మందికి తిరుపతిజిల్లా, తిరుపతి అర్బన్ మండలం, తిరుపతి టౌన్, రేణిగుంట రోడ్డు, అన్నపూర్ణ నిలయం ప్లాట్ నెం.302లో నివాసముండు లేట్ ఆర్.రాజేంద్రప్రసాద్ గారి కుమారుడు ఆర్.రవికాంత్ గారి తరపున తెలియజేయడం ఏమనగా!

నా క్లయింట్ క్రింది షెడ్యూలు దాఖలా స్థిరాస్తిని తిరుపతి జిల్లా, తిరుపతి రూరల్ మండలం, ఎస్.వి.యూనివర్సిటీ పోస్ట్, ఎస్.వి.యు నాన్‌టీచింగ్ కాలనీలో నివాసముండు పోలిశెట్టి శిద్దయ్య గారి కుమారుడు పోలిశెట్టి వెంకటాచలపతి గారి దగ్గర తేది: 11.12.2009న స్వాధీనానుభవ విక్రయ అగ్రిమెంటు పొంది పూరా విక్రయధనం చెల్లించి యున్నారు. సదరు ఆస్తి నా క్లయింట్ రిజిష్టరు చేసుకొనుటకు పోలిశెట్టి వెంకటాచలపతిని పలుసార్లు సంప్రదించగా అందుబాటులోకి రానందున సదరు పోలిశెట్టి వెంకటాచలపతి గారు నా క్లయింట్‌కు క్రింది షెడ్యూలు దాఖలా ఆస్తిని 15 రోజులలోగా రిజిష్టర్ చేసి ఇవ్వని యెడల నా క్లయింట్ ఆర్.రవి కాంత్ గారు సదరు ఆస్తి విషయమై చట్టపరముగా స్వాధీనపరచుకొను చర్యలు తీసుకొనగలము.

షెడ్యూలు:- 1వ అయిటం: చిత్తూరు డి., శ్రీ బాలాజి రి.డి., తిరుపతి, చంద్రగిరి సబ్‌డి., తిరుపతి రూరల్ మండలము పేరూరు గ్రామ పంచాయతీ నెం.53రు పేరూరు గ్రామ లెక్క దాఖలా సర్కారు పుంజ సర్వేనెం.544/1 మరియు 545-1ర్లులో నాకు హక్కు కలిగిన ఎ.0-33.33 సెంట్లు గల భూమిలో నేను ఇదివరలో ఇతరులకు విక్రయించిన చ.గ.861లు పోను నిల్వ చ.గ.606.972 గల జాగాకు హద్దులు మరియు విస్తీర్ణము వివరములు తూర్పు: హరిదాసురెడ్డి గారి భూమి, పడమర: కుప్పిరెడ్డి గారి భూమి, ఉత్తరం: రోడ్డు, దక్షిణం: నేను ఇదివరలో ఇతరులకు విక్రయించిన జాగా. ఈ నాలుగు హద్దుల మధ్యన గల చ.అ.7749లు లేక చ.గ.861లు లేక 215.25 అంకణములు లేక ఎ.17.78సెంట్లు గల జాగా పూరాన్నూ.

2వ అయిటం: చిత్తూరు డి., శ్రీ బాలాజి రి.డి., తిరుపతి రేణిగుంట సబ్ డి., రేణిగుంట మండలము, కరకంబాడి గ్రూపు ఆర్.అగ్రహారం గ్రామలెక్కదాఖలా సర్వే నెం.657/4లో ఎ.1.22 సెంట్లు, సర్వేనెం.357/5లో ఎ.0.48 సెంట్లు, సర్వే నెం. 357/11ఎలో ఎ.0.46 సెంట్లు, సర్వేనెం.357/11బిలో ఎ.1.37 సెంట్లు, సర్వేనెం. 357/12లో ఎ.0.62 సెంట్లు, సర్వేనెం.357/13లో ఎ.0.71 సెంట్లు, సర్వేనెం. 357/14లో ఎ.0.85 సెంట్లు, సర్వేనెం.357/15లో ఎ.0.57 సెంట్లు మరియు సర్వేనెం.357/16లో ఎ.0.53 సెంట్లు అంతు విస్తీర్ణం ఎ.6-81 సెంట్లు గల భూమిలో నేను ఇది వరలో అందజేసిన ఎ.5-10 సెంట్లు భూమి పోను నిల్వ ఎ.1-71 సెంట్లు గల భూమికి హద్దులు: తూర్పు : లోగడ నేను యస్.మునిరత్నం గారికి విక్రయించిన భూమి, పడమర: ఇస్మాయిల్ సాహెబ్ గారు లోగడ ఇతరులకు విక్రయించిన భూమి,ఉత్తరం: చెరువు మరియు డాక్టర్ రమణయ్య భూమి, దక్షిణం: గోపిచంద్ గారి భూమి. ఈ మధ్యగల పై కనిన సర్వేనెంబరులో కనిన ఎ.1-71 సెంట్లుకు హె.0.691ర్లు గల వ్యవసాయ భూమి పూరాన్నూ.

సి.రాజేంద్ర, అడ్వకేట్,
1) ప్లాట్ నెం.217, బ్లాక్ నెం.2, శ్రీనివాసం అపార్ట్‌మెంట్, కెవిఎయు రోడ్డు, కుంచనపల్లి, తాడేపల్లి మండలం, గుంటూరు జిల్లా - 522503
2) డి.నెం.18-1-7/ఎ(18-35-ఎస్6-302), శ్రీ పద్మావతి వెంకటేశ్వర ఎన్‌క్లేవ్, రామచంద్రనగర్, కపిలతీర్థం సర్కిల్ దగ్గర, తిరుపతి - 517507
సెల్: +91 81796 56602

यूनियन बैंक ऑफ इंडिया Union Bank of India
भारत सरकार का उपक्रम A Goverment of India Undertaking

తిరుపతి ప్రధాన శాఖ(43590), అన్నమయ్య సర్కిల్, ఎయిర్‌బైపాస్‌రోడ్డు, తిరుపతి (ఎటి & పోస్ట్), తిరుపతి జిల్లా - 517501, ఫోన్: 9137543590

స్వాధీనతా ప్రకటన

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్)రూల్స్, 2002 లోని రూల్ 8(1) (స్థిరాస్తి కొరకు)

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్ 2002(చట్టం 54 ఆఫ్ 2002) క్రింద మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్)(రెండవ) రూల్స్2002లోని రూల్ 3తో చదువబడే సెక్షన్ 13(12) క్రింద సంక్రమించిన అధికారములను వినియోగించుకుంటూ **యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, తిరుపతి ప్రధాన శాఖ, అన్నమయ్య సర్కిల్, ఎయిర్‌బైపాస్‌రోడ్డు, తిరుపతి, తిరుపతి జిల్లా** యొక్క అధీకృత అధికారియగు దిగువ సంతకందారు **03.08.2023** తేది గల డిమాండ్ నోటీసు జారీ చేయబడిన **రుణగ్రహీత బి.ఎన్.సత్య నారాయణ తండ్రి ఎన్.బాలక్రిష్ణ** మరియు **గ్యారంటార్లు శ్రీ ఎం.చలపతి తండ్రి సుబ్బరామయ్య మరియు శ్రీ జె.రెడ్డెప్ప తండ్రి సిద్ధ రామయ్య గార్లను** సదరు నోటీసు అందుకున్న తేది నుండి 60 రోజులలో నోటీసులో తెలిపిన మొత్తం **తేది:31.07.2023 నాటికి రూ.17,19,999.67 (పదిహేడు లక్షల పంతొమ్మిది వేల తొమ్మిది వందల తొంభై తొమ్మిదిరూపాయల అరవై ఏడు పైసలు మాత్రమే)** లను + దానిపై తదుపరి వడ్డీ మరియు వ్యయాలను తిరిగి చెల్లించాల్సిందిగా కోరారు.

రుణగ్రహీత సదరు మొత్తం తిరిగి చెల్లించుటలో విఫలమైనందున సదరు రూల్స్‌లోని రూల్ 8తో చదువబడే సదరు చట్టంలోని సెక్షన్ 13(4) క్రింద అతనికి సంక్రమించిన అధికారములను వినియోగించుకుంటూ దిగువ తెలిపిన ఆస్తిని దిగువ సంతకందారు **14.12.2023 తేదీన** స్వాధీన పరచుకున్నారని రుణగ్రహీతకు/ గ్యారంటార్‌కు మరియు సాధారణ ప్రజానీకానికి ఇందుమూలముగా తెలియజేయడమైనది.

సదరు ఆస్తితో వ్యవహారము జరుపరాదని మరియు సదరు ఆస్తితో జరిపే ఏ వ్యవహారములైనా బకాయి మొత్తం **తేది:31.10.2023 నాటికి రూ.15,65,672.70 (పదహైదు లక్షల అరవై ఐదు వేల ఆరు వందల డెబ్బై రెండు రూపాయల డెబ్బై పైసలు మాత్రమే)మరియు దానిపై వడ్డీ మరియు ఖర్చులు యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా**వారికి చెల్లించుటకు లోబడి వుంటాయని ముఖ్యంగా రుణగ్రహీతను/ గ్యారంటార్‌ను మరియు సాధారణ ప్రజలను ఇందుమూలముగా హెచ్చరించడమైనది.

సదరు చట్టంలోని సెక్షన్ 13 యొక్క సబ్ సెక్షన్ 8లోని నిబంధనల ప్రకారం రుణగ్రహీతకు తమ యొక్క సెక్యూర్డ్ ఆస్తులను పొందుటకు సమయం కేటాయించడమై నదని తెలియజేయడమైనది.

స్థిరాస్తి వివరణ

తిరుపతి జిల్లా, తిరుపతి రూరల్, అవిలాల పంచాయతీ, వార్డునెం.3, నెం.49 అవిలాల గ్రామలెక్కదాఖలా సర్వేనెం.21/1ఎ6 & 21/1ఎ7 నందు నిర్మించిన "సురభి గార్డెన్స్" 2వ అంతస్తులోని నివాసయోగ్యమైన ఫ్లాట్ నెం.207 యొక్క విస్తీర్ణం 1040చ.అ. మరియు అవిభాజ్యవాటా విస్తీర్ణం 46.10 చ.గ. శ్రీ బి.ఎన్.సత్యనారాయణ పేరున వున్నది. అపార్ట్‌మెంట్‌కు హద్దులు: తూర్పు: ఆకుల వరప్రసాద్ భూమి, పడమర: ఆకుల మోహన్‌కుమార్ మరియు ఆకుల సతీష్ భూమి, ఉత్తరం: అంబేద్కర్ కాలనీ, దక్షిణం: 200 అ. వెడల్పు గల రోడ్డు, ఫ్లాట్‌కు హద్దులు: తూర్పు: ఓపెన్ టు స్కై, పడమర: కామన్ కారిడార్, ఉత్తరం: ఓపెన్ టు స్కై, దక్షిణం: ఓపెన్ టు స్కై

ప్రదేశం: తిరుపతి **సం॥ చీఫ్ మేనేజర్ & అధీకృత అధికారి,**
తేది : 14.12.2023 **యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా**

यूनियन बैंक ऑफ इंडिया Union Bank of India
भारत सरकार का उपक्रम A Goverment of India Undertaking

తిరుపతి ప్రధాన శాఖ(43590), అన్నమయ్య సర్కిల్, ఎయిర్‌బైపాస్‌రోడ్డు, తిరుపతి (ఎటి & పోస్ట్), తిరుపతి జిల్లా - 517501, ఫోన్: 9137543590

స్వాధీనతా ప్రకటన

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్)రూల్స్, 2002 లోని రూల్ 8(1) (స్థిరాస్తి కొరకు)

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్ 2002(చట్టం 54 ఆఫ్ 2002) క్రింద మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్)(రెండవ) రూల్స్2002లోని రూల్ 3తో చదువబడే సెక్షన్ 13(12) క్రింద సంక్రమించిన అధికారములను వినియోగించుకుంటూ **యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, తిరుపతి ప్రధాన శాఖ, అన్నమయ్య సర్కిల్, ఎయిర్‌బైపాస్‌రోడ్డు, తిరుపతి, తిరుపతి జిల్లా** యొక్క అధీకృత అధికారియగు దిగువ సంతకందారు **30.08.2023** తేది గల డిమాండ్ నోటీసు జారీ చేయబడిన **రుణగ్రహీతలు శ్రీమతి బి.పద్మావతి, భర్త బి.వెంకటరామరెడ్డి మరియు బి.వెంకటరామరెడ్డి గార్లను** సదరు నోటీసు అందుకున్న తేది నుండి 60 రోజులలో నోటీసులో తెలిపిన మొత్తం **తేది:31.07.2023 నాటికి రూ.3,26,509.37(మూడు లక్షల ఇరవై ఆరు వేల ఐదు వందల తొమ్మిది రూపాయల ముప్పై ఏడు పైసలు మాత్రమే)** లను + దానిపై తదుపరి వడ్డీ మరియు వ్యయాలను తిరిగి చెల్లించాల్సిందిగా కోరారు.

రుణగ్రహీత సదరు మొత్తం తిరిగి చెల్లించుటలో విఫలమైనందున సదరు రూల్స్‌లోని రూల్ 8తో చదువబడే సదరు చట్టంలోని సెక్షన్ 13(4) క్రింద అతనికి సంక్రమించిన అధికారములను వినియోగించుకుంటూ దిగువ తెలిపిన ఆస్తిని దిగువ సంతకందారు **14.12.2023 తేదీన** స్వాధీన పరచుకున్నారని రుణగ్రహీతకు/ గ్యారంటార్‌కు మరియు సాధారణ ప్రజానీకానికి ఇందుమూలముగా తెలియజేయడమైనది.

సదరు ఆస్తితో వ్యవహారము జరుపరాదని మరియు సదరు ఆస్తితో జరిపే ఏ వ్యవహారములైనా బకాయి మొత్తం **తేది:31.10.2023 నాటికి రూ.3,37,440.98 (మూడు లక్షల ముప్పై ఏడు వేల నాలుగు వందల నలభై రూపాయల తొంభై ఎనిమిది పైసలు మాత్రమే) మరియు దానిపై వడ్డీ మరియు ఖర్చులు యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా**వారికి చెల్లించుటకు లోబడి వుంటాయని ముఖ్యంగా రుణగ్రహీతను/ గ్యారంటార్‌ను మరియు సాధారణ ప్రజలను ఇందుమూలముగా హెచ్చరించడమైనది.

సదరు చట్టంలోని సెక్షన్ 13 యొక్క సబ్ సెక్షన్ 8లోని నిబంధనల ప్రకారం రుణగ్రహీతకు తమ యొక్క సెక్యూర్డ్ ఆస్తులను పొందుటకు సమయం కేటాయించడమై నదని తెలియజేయడమైనది.

స్థిరాస్తి వివరణ

తిరుపతి జిల్లా, తిరుపతి సబ్ జిల్లా, తిరుపతి అర్బన్ మండలం, రాజీవ్‌నగర్ గ్రామ పంచాయతీ అక్కారంపల్లి గ్రామలెక్కదాఖలా, కరకంబాడి రోడ్డు, విజయ నర్సింగ్ హోం దగ్గర, శ్రీరాంనగర్, సర్వేనెం.107/1, డి.నెం.1-24 గల నివాసయోగ్యమైన భూమి మరియు బిల్డింగ్ (గ్రౌండ్ మరియు ఫస్ట్ ఫ్లోర్స్) యొక్క విస్తీర్ణం 1100 చ.అ. బి.పద్మావతి పేరున వున్నది. హద్దులు: తూర్పు: డి.నెం.1-25 గల ఇల్లు, పడమర: డి.నెం.1-23/ఎ గల ఇల్లు, ఉత్తరం: 33అ. వెడల్పు గల రోడ్డు, దక్షిణం: ప్లాటు నెం.26

ప్రదేశం: తిరుపతి **సం॥ చీఫ్ మేనేజర్ & అధీకృత అధికారి,**
తేది : 14.12.2023 **యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా**